RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైదరాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

hyderabadestate.co.in

సంపుటి : 13 సంచిక : 375 | మంగళవారం 12 మే 2026 | ఎడిటర్ : బట్టు లక్ష్మీనారాయణ, | పేజీలు : 6 వెల : రూ. 5.00

Hyderabad, Vijayawada, Vishakapatnam Tirupathi, Ananthapuram,Guntur,Nellor,Ongole,kadapa, Medak, Sangareddy, Siddipet, Nalagonda, Karimnagar,



## పోక్సో కేసుపై సీఎం సీరియస్..

**ఇప్పటి వరకు చర్యలేవి?: బండి భగీరథ్ అంశంపై డీజీపీని ప్రశ్నించిన సీఎం రేవంత్ రెడ్డి**

**8న ఫిర్యాదు వస్తే చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్న**

**కేసులో సమగ్ర విచారణకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశం**

**కేసు వివరాలను సీఎంకు వివరించిన డీజీపీ సీవీ ఆనంద్**

కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఈ నెల 8వ తేదీన ఫిర్యాదు వస్తే ఇప్పటి వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని డీజీపీ సీవీ ఆనంద్‌ను ప్రశ్నించారు. ఈ కేసులో వెంటనే విచారణ చేపట్టాలని డీజీపీని ఆదేశించారు. కేసులో సమగ్ర విచారణకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ప్రధానమంత్రి నరేంద్రమోదీ పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లలో సిబ్బంది బిజీగా ఉన్నారని డీజీపీ సమాధానం చెప్పారు. కేసు వివరాలను ముఖ్యమంత్రికి వివరించారు.బండి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసు అంశంపై తెలంగాణ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ స్పందించింది. సీపీ నుంచి కమిషన్ చైర్‌పర్సన్ సీతా దయాకర్ రెడ్డి పూర్తి వివరాలు తెప్పించుకున్నారు. విచారణ కోసం ప్రత్యేక బెంచ్ ఏర్పాటు చేశారు.

కాగా, తన కుమార్తెను బండి భగీరథ్ వేధిస్తున్నారంటూ 17 ఏళ్ల బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పేట్‌బషీరాబాద్ పోలీసులు సెక్షన్ 11 రెడ్‌విత్ 12 ఆఫ్ పోక్సో యాక్ట్, బీఎన్ఎస్ 74, 75 సెక్షన్ల క్రింద శుక్రవారం రాత్రి కేసు నమోదు చేశారు. మరోవైపు, బాలికతో పాటు ఆమె తల్లిదండ్రులు డబ్బుల కోసం తనను బెదిరిస్తున్నారని శుక్రవారమే భగీరథ్ కరీంనగర్ రెండో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ముగ్గురిపై కేసు నమోదైంది.

## జూన్ 1 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

**: పశ్చిమ బెంగాల్ సీఎం**



ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను వరుసగా అమలు చేస్తామని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి అన్నారు. జూన్ 1వ తేదీ నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య బీమా పథకాన్ని అమలు చేయనున్నట్లు చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకంతో ప్రజారవాణాపై ఆధారపడే లక్షలాది మంది మహిళలకు ప్రయోజనం కలుగుతుందని అన్నారు. ఇందులో ఉద్యోగినులు, విద్యార్థులు కూడా ఉంటారని తెలిపారు. పెరుగుతున్న జీవన వ్యయాల నేపథ్యంలో కుటుంబాలపై ఆర్థిక భారాన్ని తగ్గించే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఆయుష్మాన్ భారత్ పథకాన్ని కూడా వచ్చే నెల నుంచి అమలు చేస్తామని అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం అమల్లో ఉన్న సామాజిక సంక్షేమ పథకాలన్నీ కొనసాగుతాయని స్పష్టం చేశారు. పాఠశాలల్లో ఉద్యోగాల భర్తీకి వయో పరిమితిని ఐదేళ్ళు పొడిగించే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు.




## మే 20 నుంచి టీఆర్ఎస్ జెండా పండుగలు

**-నెల రోజుల పాటు వాడవాడలా టీఆర్ఎస్ జెండా పండుగలు-రాజధాని నుంచి గ్రామస్థాయి వరకు జెండా పండుగ**

**-పార్టీ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు జెండా పండుగ**

## ఏపీకి అడిగినన్ని నిధులు ఇస్తున్నారు.. తెలంగాణకు ఏం ఇచ్చారు?

**: పొన్నం ప్రభాకర్**

**జనగణన ఫారమ్‌లలో లోపాలు ఉన్నాయన్న పొన్నం**

**బీసీలను విస్మరించారని విమర్శ**

**గత 12 ఏళ్లలో తెలంగాణకు కేంద్రం ఇచ్చిన నిధులపై**

**చర్చకు సిద్ధమని సవాల్**



2

## ఏపీ-సింగపూర్ మధ్య డిజిటల్ వాణిజ్య కారిడార్..

**గుంటూరు మిర్చికి గ్లోబల్ మార్కెట్: మంత్రి లోకేశ్**


**సింగపూర్‌తో ఏపీ వాణిజ్య బంధంపై మంత్రి లోకేశ్ చర్చలు**

**విశాఖ లేదా కృష్ణపట్నం పోర్టులతో డిజిటల్ కారిడార్ ఏర్పాటుకు ప్రతిపాదన**

**గుంటూరు మిర్చి ఎగుమతులకు సీఐసీ ప్లాట్‌ఫాం ద్వారా సహకారం**

**ఏపీ-సింగపూర్ జాయింట్ కమాడిటీ ట్రేడ్ రౌండ్‌టేబుల్ ఏర్పాటుకు సూచన**

**రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని తెలిపిన సీఐసీ**



2

ఏపీ ఉత్పత్తులను ప్రపంచ మార్కెట్‌కు చేర్చే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ సింగపూర్‌లో పర్యటిస్తున్నారు. సోమవారం ఆయన సింగపూర్ కమాడిటీస్ ఇంటిలిజెన్స్ సెంటర్ (సీఐసీ) సీఈవో గ్లోరియా వూతో సమావేశమై రాష్ట్ర ఎగుమతులను ప్రోత్సహించేందుకు పలు కీలక ప్రతిపాదనలు చేశారు. ముఖ్యంగా సింగపూర్, ఏపీలోని విశాఖపట్నం లేదా కృష్ణపట్నం పోర్టు మధ్య ఒక డిజిటల్ వాణిజ్య కారిడార్‌ను పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు.

## సోమనాథ్ అమృత్ మహోత్సవంలో ప్రధాని మోదీ...

**ఘనంగా 75వ వార్షికోత్సవాలు**

**సోమనాథ్ ఆలయ పునఃప్రారంభ 75వ వార్షికోత్సవాల్లో ప్రధాని మోదీ**

**ఆలయంలో జలాభిషేకం, ధ్వజ పూజ, మహాపూజ నిర్వహణ**

**11 పుణ్యక్షేత్రాల నుంచి తెచ్చిన జలాలతో కుంభాభిషేకం**

**వేడుకల్లో భాగంగా హెలికాప్టర్ల నుంచి ఆలయంపై పూల వర్షం**



2



## జులై 1 నుంచి 'వీబీ జీ రామ్ జీ' చట్టం: కేంద్రం

**గ్రామీణ కుటుంబాలకు 125 రోజుల చట్టబద్ధమైన వేతన ఉపాధికి హామీ**

**కొత్త విధానానికి మారే క్రమంలో కార్మికులకు అంతరాయం కలగకుండా చర్యలు**

**కొత్త కార్డులు జారీ అయ్యే వరకు ఎంజీనరేగా కార్డులు చెల్లుబాటు**

2

## 2027 జూన్ నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తాం:

**ఏపీని కరవు రహితంగా మార్చడంలో పోలవరం కీలకమన్న నిమ్మల**

**గోదావరి, కావేరి అనుసంధానంపై ప్రభుత్వం దృష్టి సారించిందని వెల్లడి**

**గోదావరి నుంచి ప్రతి ఏటా 3 వేల టీఎంసీల నీరు వృథాగా సముద్రంలో కలుస్తోందన్న మంత్రి**



RNI No Tel / 2012 /42411

హైదరాబాద్ ఎస్టేట్

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

తెలుగు దిన పత్రిక

hyderabadestate.co.in

మంగళవారం 12 మే 2026

# ఏపీ-సింగపూర్ మధ్య డిజిటల్ వాణిజ్య కారిడార్..

ఈ సమావేశంలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. "సీఫుడ్, వ్యవసాయ ఉత్పత్తులు, ఖనిజాలు, ఫార్మాస్యూటికల్ రంగాల్లో వాణిజ్య అనుసంధానం కోసం సీఐసీ సహకారం ఆశిస్తున్నాం. సీఐసీకి చెందిన బ్లాక్‌చెయిన్ ప్లాట్‌ఫామ్‌ను ఉపయోగించి కాగిత రహిత వాణిజ్యం, సరుకు రవాణాలో పారదర్శకత తీసుకురావచ్చు. దీని కోసం ఏపీలోని ఓడరేవుకు, సింగపూర్‌కు మధ్య డిజిటల్ వాణిజ్య కారిడార్‌ను పైలట్ ప్రాజెక్టుగా చేపట్టాలి" అని కోరారు.

గుంటూరు మిర్చికి కొత్త మార్కెట్

కోవిడ్ మహమ్మారికి ముందు సీఐసీ ద్వారా ఆంధ్రప్రదేశ్ నుంచి చైనాకు మిర్చి ఎగుమతి చేసేందుకు ప్రయత్నాలు జరిగాయని, అయితే సంస్థాగత మద్దతు కొరవడటంతో ఆగిపోయిందని లోకేష్ గుర్తుచేశారు. "ఆ వాణిజ్య కారిడార్‌ను పునరుద్ధరించడం ద్వారా గుంటూరు మిర్చికి కొత్త మార్కెట్‌ను అందించవచ్చు. ఇందుకు సీఐసీ తమ ప్లాట్‌ఫాం ద్వారా సహకరించాలి. రాష్ట్రంలోని రైతు ఉత్పత్తిదారుల సంఘాలు (ఎఫ్‌పీఓ) నాణ్యమైన సరుకును గ్రేడింగ్ చేసి సరఫరా చేస్తాయి. కొనుగోలుదారులతో అనుసంధానం, వాణిజ్య ఫైనాన్సింగ్ వంటి విషయాల్లో సీఐసీ తోడ్పాటు అందించాలి. ముందుగా మిర్చి ఎగుమతులపై పైలట్ ప్రాజెక్టు ప్రారంభిద్దాం" అని లోకేశ్ సూచించారు. ఇందుకోసం సీఐసీ తన చైనా కొనుగోలుదారుల నెట్‌వర్క్‌ను, ఫైనాన్స్ యంత్రాంగాన్ని క్రియాశీలం చేయాలని కోరారు.

రౌండ్‌టేబుల్ సమావేశానికి సూచన

మిర్చితో పాటు ఏపీ నుంచి ఎగుమతికి అనువైన ఇతర సరుకులను గుర్తించేందుకు ఒక వేదికను ఏర్పాటు చేయాలని లోకేశ్ ప్రతిపాదించారు. "ఏపీలోని ఎగుమతిదారులు, సీఐసీ, ఎంటర్‌ప్రైజ్ సింగపూర్, ఎస్‌జీఎక్స్‌లను ఒకచోట చేర్చి 'ఏపీసింగపూర్ జాయింట్ కమాడిటీ ట్రేడ్ రౌండ్‌టేబుల్' సమావేశాన్ని నిర్వహించాలి" అని ఆయన సూచించారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఓడరేవుల ఆధారిత పారిశ్రామికీకరణపై దృష్టి సారించిందని, తద్వారా రాష్ట్ర ఉత్పత్తులను ప్రపంచానికి ఎగుమతి చేయడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఆక్వాకల్చర్ ఉత్పత్తిలో ఏపీ దేశంలోనే అగ్రస్థానంలో ఉందని, మిర్చి ఎగుమతుల్లో 40-45 శాతం వాటా కలిగి ఉందని వివరించారు.

ప్రతిపాదనలు పరిశీలిస్తామన్న సీఐసీ సీఈవో

మంత్రి లోకేశ్ ప్రతిపాదనలపై సీఐసీ సీఈవో గ్లోరియా ఊ సానుకూలంగా స్పందించారు. తమ సంస్థ ప్రపంచవ్యాప్తంగా కొనుగోలుదారులు, అమ్మకందారులు, లాజిస్టిక్స్ ప్రొవైడర్లను అనుసంధానించే ఒక డిజిటల్ బీ2బీ మార్కెట్‌ప్లేస్ అని ఆమె వివరించారు. బ్లాక్‌చెయిన్ ఆధారిత భద్రత, ఒకే క్లిక్‌తో కస్టమ్స్ క్లియరెన్స్, సప్లై చైన్ ఫైనాన్స్ వంటి సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను క్షుణ్ణంగా పరిశీలించి, తదుపరి కార్యాచరణపై నిర్ణయం తీసుకుంటామని గ్లోరియా వూ హామీ ఇచ్చారు.అ

# 2027 జూన్ నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తాం:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిలో అత్యంత కీలకమైన పోలవరం ప్రాజెక్టు నిర్మాణ గడువుపై నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కీలక ప్రకటన చేశారు. పీపీఏ, సీడబ్ల్యూసీ నిర్దేశించిన గడువు ప్రకారం 2027 జూన్ నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రి ప్రకటించారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు కలిసి ఈ ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తారని తెలిపారు. గత ఏప్రిల్ నాటికే కొత్త డయాఫ్రమ్ వాల్ నిర్మాణం పూర్తవ్వడం ప్రాజెక్టు నిర్మాణం వేగానికి సంకేతమని పేర్కొన్నారు. తొలి దశలో 41.15 మీటర్ల ఎత్తు వరకు నీటిని నిల్వ చేసేలా నిర్మాణ పనులకు పూర్తి సహకారం అందించాలని చంద్రబాబు కేంద్రాన్ని కోరినట్టు నిమ్మల తెలిపారు.

ఏపీని కరవు రహిత రాష్ట్రంగా మార్చడమే తమ లక్ష్యమని మంత్రి చెప్పారు. గోదావరి-కావేరి అనుసంధానంపై ప్రభుత్వం దృష్టి సారించిందని వెల్లడించారు. ప్రతి ఏటా గోదావరి నుంచి సుమారు 3000 టీఎంసీల వరద నీరు వృథాగా సముద్రంలో కలుస్తోందని, ఈ నీటిని మళ్లించడం ద్వారా రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దక్షిణాది రాష్ట్రాలకు భారీ ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. దీనికి సంబంధించి ఒక పక్కా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. భూగర్భ జలాల పెంపు కోసం విజయనగరంలో ప్రయోగాత్మకంగా ఎంసీఏడీ మోడల్ సిస్టమ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు.

## జులై 1 నుంచి 'వీబీ జీ రామ్ జీ' చట్టం: కేంద్రం

జీవనోపాది భద్రత, గ్రామీణ ప్రజల ఆదాయ కల్పన కోసం 'వీబీ జీ రామ్ జీ' చట్టాన్ని జులై 1వ తేదీ నుంచి అమలు చేయనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంను రద్దు చేసి దాని స్థానంలో కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ గ్యారంటీ పర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్-గ్రామీణ్ (వీబీ-జీ-రామ్-జీ)ను తీసుకువచ్చింది. ఈ కొత్త చట్టాన్ని జులై నుంచి అమలు చేయనున్నట్లు వెల్లడించింది.

దీని ద్వారా గ్రామీణ కుటుంబాలకు 125 రోజుల చట్టబద్ధమైన వేతన ఉపాధికి హామీ లభిస్తుందని తెలిపింది. జీవనోపాధి భద్రత, గ్రామీణ ప్రజలకు ఆదాయ కల్పన, మౌలిక సదుపాయాల అభివృద్ధి, గ్రామీణ ప్రజల్లో పరివర్తనను తీసుకురావడమే ఈ చట్టం లక్ష్యమని గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ తెలిపింది. కొత్త విధానానికి మారే క్రమంలో కార్మికులకు ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించింది.

కొత్త గ్రామీణ రోజ్‌గార్ గ్యారెంటీ కార్డులు జారీ అయ్యే వరకు ప్రస్తుతం ఉన్న ఈ-కేవైసీ ఎంజీనరేగా కార్డులు చెల్లుబాటులో ఉంటాయని స్పష్టం చేసింది. జాబ్ కార్డులు లేని కార్మికులు గ్రామ పంచాయతీలో నమోదు చేసుకోవాలని సూచించింది. వేతన చెల్లింపులు, ఫిర్యాదుల పరిష్కారం, పని కేటాయింపు నిబంధనలు, పరిపాలనా వ్యయం వంటి ఇతర అంశాల గురించి రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు గ్రామీణాభివృద్ధి శాఖ తెలిపింది.

# మేగా క్రికెట్ టోర్నమెంట్‌కి ముఖ్యఅతిథిగా పాల్యం సుధాకర్

**తనకల్లు,**



తనకల్లు మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఈ నెల 17 (ఆదివారం) నుండి దివంగత క్రికెట్ క్రీడాకారులు ౧. కుమార్ & ఖ విజయ్ భాస్కర్ ల జ్ఞాపకార్థం మెగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న మనీ ఆర్గనైజర్ యోగి తెలిపారు. ఈ మెగా టోర్నమెంట్ కి రియల్టర్ పాల్యం సుధాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని, మొదటి విజేతలకు అనగా విన్నర్స్ కి 20 వేలు నగదు బహుమతిని అందజేస్తారని అన్నారు. పాలెం సుధాకర్ మాట్లాడుతూ విజయ్ మరియు కుమార్ నా చిన్ననాటి స్నేహితులని, మేమందరం కలసి క్రికెట్ ఆడే వాళ్ళమని వారి జ్ఞాపకార్థం జరిగే టోర్నమెంట్ కి ఫస్ట్ ప్రైజ్ నగదు బహుమతి 20,000 రూపాయలు అందజేయడం నాకు సంతోషంగా ఉందని ఈ సందర్భంగా ఆయన అన్నారు.ఆసక్తి గల క్రీడాకారులు తమ టీమ్ పేరును ఈ నెల 17 లోపు నమోదు చేసుకోవాలని , ఆసక్తి గల క్రికెట్ అభిమానులు 9963295295
9573511165 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని యుగంధర్, ఖాజా తెలిపారు.

# బైండోవర్ కేసులు నమోదు

తనకల్లు కదిరి టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో నేర స్వభావము గల 15 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

1. రాయచోటికి చెందిన షేక్ సబ్బీర్, వయస్సు 20,తండ్రి : అహమ్మద్
2. కదిరి టౌన్ జామియా మజీద్ కు చెందిన రియాజ్, వయస్సు 38, తండ్రి పేరు: అబుల్ అలీ
3. ఎమ్మిగనూరుకు చెందిన ఖ. మునీంద్ర, వయస్సు 19, తండ్రి: రామాంజినేయులు
4. కదిరి టౌన్ నిజాంవాలి కాలనీ కి చెందిన వీ. ఇస్మాయిల్, వ్యస్సు 35, తండ్రి: మౌలాలి
5. కదిరి టౌన్ కుట్టగుల్లా గ్రామానికి చెందిన 1)ఞా. సాయి కుమార్, వయస్సు 26, 2) ఞా. గంగాధర్, వయస్సు 24, తండ్రి : నాగభుషాణం
6. కదిరి టౌన్, కుమ్మరొల్ల పల్లి గ్రామానికి చెందిన వల్లెపు ఆదిలక్ష్మి, వయస్సు 40, భర్త : గుడ్డు పాశ్వాన్
7. కదిరి టౌన్, అడపాల వీధికి చెందిన ఖ. సుధాకర్, వ్యస్సు 53, తండ్రి: ఖ. క్రి ష్టప్ప
8. కదిరి టౌన్, చీ+ూ కాలానికి చెందిన ఖ. కిష్టప్ప, వయస్సు 65, తండ్రి : వెంగముని
9. కదిరి టౌన్ అడపాల వీదికి చెందిన పి. రామ క్రిష్ణ, వయస్స్ 52, తండ్రి: గంగులప్ప
10. కదిరి టౌన్, అడపాల వీదికి చెందిన దీ. గంగరాజు, వయస్సు 37, తండ్రి : వెంకటరాముడు
11. కదిరి టౌన్, అడపాల వీధికి చెందిన ఎ. హుస్సైన్ వాలి, వయస్సు 49, తండ్రి: బాబయ్య
12. కదిరి టౌన్, అడపాల వీధికి చెందిన దీ. గోవింద్ నాయక్, వయస్సు 54, తండ్రి: తాప్రే నాయక్
13. కదిరి టౌన్, గాంధీ నగర్ కు చెందిన పటాన్ రిజ్వాన్, వయస్సు 22, తండ్రి : హైదర్ బాషా
14. కదిరి టౌన్, కుమ్మరోళ్ల పల్లి గ్రామానికి చెందిన వల్లెపు సోము, వయస్సు 35, తండ్రి : వీరప్ప
15. కదిరి టౌన్ అడపాల వీధికి చెందిన జీ. వెంకట రమణ, వయస్సు 56, తండ్రి: రామప్ప

మొత్తము 15 మందిని తహసిల్దార్, కదిరి వారి వద్ద బైండోవర్ చేసి ఒక సంవత్సరము కాలము నందు సత్ప్రవర్తనతో ఉండేందుకు 05 లక్షల రూపాయల బాండ్లు తీసుకోవడం జరిగింది. భవిష్యత్తులో ఒక సంవత్సర కాలంలో వారు ఎటువంటి నేరములోనైనా పాల్గొని కేసు నమోదైన పక్షంలో పోలీసులు వారి మీద రిపోర్ట్ పంపి వారి నుండి గౌరవ తహసీల్దార్ గారు, వారి నుండి 05 లక్షల రూపాయలు వసూలు చేయడం గాని, లేని పక్షంలో 01 నెల జైలు శిక్ష విధించడం జరుగుతుందని తెలియజేయడమైనది.



## ఏపీకి అడిగినన్ని నిధులు ఇస్తున్నారు.. తెలంగాణకు ఏం ఇచ్చారు?:

కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జనగణన, హౌస్ హోల్డ్ సర్వే ఫారమ్‌లలో తీవ్రమైన లోపాలు ఉన్నాయని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సర్వే ఫారమ్‌లో కేవలం ఎస్సీ, ఎస్టీ అనే ఆప్షన్లు మాత్రమే ఉన్నాయని, మెజారిటీ జనాభా కలిగిన బీసీల ప్రస్తావనే లేకపోవడం వారిని విస్మరించడమేనని మండిపడ్డారు. బీసీల అభివృద్ధికి కులగణన అత్యవసరమని, కేంద్రం ఈ విషయంలో వివక్ష చూపుతోందని ఆయన విమర్శించారు.తెలంగాణపై కేంద్రం చూపుతున్న వివక్షపై స్పందించాలని రాష్ట్ర బీజేపీ నేతలకు మంత్రి సవాల్ విసిరారు. గత 12 ఏళ్లలో కేంద్రం నుంచి తెలంగాణకు వచ్చిన నిధులపై సికింద్రాబాద్ క్లాక్ టవర్ వద్ద లేదా మరెక్కడైనా సరే బహిరంగ చర్చకు తాను సిద్ధమని ప్రకటించారు. ఏపీకి అడిగినన్ని నిధులు ఇస్తున్న కేంద్రం, తెలంగాణకు ఎన్ని నిధులు తెచ్చారో బీజేపీ నేతలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ప్రధాని మోదీ తెలంగాణ పర్యటనపై స్పందిస్తూ, "రాష్ట్రానికి ఏం ప్రాజెక్టులు ఇస్తారో చెప్పకుండా, బంగారం కొనొద్దు అని సలహాలు ఇవ్వడానికే మోదీ వచ్చారా?" అని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు అనేకసార్లు కేంద్ర మంత్రులను కలిసి విన్నవించినా నిధుల విడుదలపై స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాముడిని తాము కూడా పూజిస్తామని, అయితే బీజేపీలాగా ఓట్ల కోసం దేవుడిని వాడుకోమని స్పష్టం చేశారు.

# హనుమాన్ జయంతి ప్రశాంతంగా జరుపుకోవాలి

**-పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ దుర్గాసి వినోద్ కుమార్**




**పామూరు మండల**

నేడు మంగళవారం జరుగుతున్న హనుమాన్ జయంతి కార్యక్రమం ప్రశాంతంగా జరుపుకోవాలని పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ డి వినోద్ కుమార్ సూచించారు సోమవారం పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని మతాలను గౌరవించాలని ఎవరైనా సందర్భంగా హనుమాన్ జయంతి ప్రశాంతంగా భక్తి నిర్వహించుకోవాలని ఆయన కోరారు అదేవిధంగా పామూరు టౌన్ లో హనుమాన్ జయంతి సందర్భంగా ఎవరైనా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన హనుమాన్ జయంతికి సందర్భంగా వివాదాల వ్యాఖ్యలు చేసిన వారిపై కఠిన తీసుకుంటామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పామూరు ఎస్సై అనూక్ తదితరులు పాల్గొన్నారు

# సోమనాథ్ అమృత్ మహోత్సవంలో ప్రధాని మోదీ...

ప్రధాని నరేంద్ర మోదీ ఇవాళ గుజరాత్‌లోని గిర్ సోమనాథ్ జిల్లాలో పర్యటించారు. ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటైన సోమనాథ్ ఆలయ పునఃప్రారంభానికి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా నిర్వహించిన 'సోమనాథ్ అమృత్ మహోత్సవ్' వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ చారిత్రక ఘట్టాన్ని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు.ఈ ఉత్సవాలకు హాజరయ్యే ముందు ప్రధాని మోదీ సోమనాథ్‌లో భారీ రోడ్ షో నిర్వహించారు. హెలిప్యాడ్ నుంచి వీర్ హమీర్జీ సర్కిల్ వరకు సుమారు 1.5 కిలోమీటర్ల మేర సాగిన ఈ రోడ్ షోలో వేలాది మంది ప్రజలు పాల్గొని ప్రధానికి ఘన స్వాగతం పలికారు. ప్రధాని కాన్వాయ్ వెళ్తున్న మార్గంలో ప్రజలు జెండాలు ఊపుతూ, నినాదాలు చేస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. పశ్చిమ బెంగాల్ సహా పలు రాష్ట్రాల నుంచి వచ్చిన కళాకారులు సంప్రదాయ నృత్యాలతో అలరించారు. ఈ రోడ్ షోలో ప్రధాని వెంట గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, ఉప ముఖ్యమంత్రి హర్ష్ సంఘ్వీ కూడా ఉన్నారు.అనంతరం ప్రధాని మోదీ ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేశంలోని 11 పుణ్యక్షేత్రాల నుంచి సేకరించిన పవిత్ర జలాలతో కుంభాభిషేకం చేశారు. వేద మంత్రోచ్చారణల మధ్య జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధాని స్వయంగా జలాభిషేకం, ధ్వజ పూజ, మహాపూజ జరిపించారు. ఉత్సవాల సందర్భంగా హెలికాప్టర్ల ద్వారా ఆలయంపై పూల వర్షం కురిపించారు.1951లో పునర్నిర్మించిన ఈ ఆలయాన్ని భారత తొలి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఆ చారిత్రక ఘట్టానికి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ అమృత్ మహోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఆలయ కార్యక్రమాల అనంతరం సోమనాథ్‌లోని సద్భావన మైదానంలో జరిగే బహిరంగ సభలో ప్రధాని మోదీ ప్రసంగించనున్నారు.

# మే 20 నుంచి టీఆర్ఎస్ జెండా పండుగలు

తమ పార్టీ భావజాలాన్ని గ్రామస్థాయి వరకు తీసుకెళ్లేందుకు నెల రోజుల పాటు వాడవాడలా జెండా పండుగలు నిర్వహించనున్నట్లు కవిత నేతృత్వంలోని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) ప్రకటించింది. ఈ మేరకు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా మే 20 నుండి జూన్ 20 వరకు రాష్ట్ర రాజధాని, జిల్లా కేంద్రాలతో పాటు నియోజకవర్గ, మండల, గ్రామస్థాయి వరకు పెద్ద ఎత్తున టీఆర్ఎస్ జెండా పండుగ నిర్వహిస్తామని తెలిపింది.పార్టీ ఆవిర్భావ సభలో తెలిపిన పార్టీ విధానాలను, పాంచజన్య సిద్ధాంతాలను ప్రజలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు వివరిస్తారని వెల్లడించింది. నేడు తెలంగాణ ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ఎక్కడికక్కడ గళమెత్తవలసిందిగా పార్టీ నాయకులను కార్యకర్తలకు ఇప్పటికే సూచించినట్లు తెలిపింది. అందులో భాగంగా రాష్ట్రస్థాయి అంశాలతో పాటు స్థానిక సమస్యల పట్ల కూడా అక్కడి శ్రేణులు స్పందించడం, అవసరమైనచోట పోరాటానికి సిద్ధంగా ఉంటారని తెలిపింది.టీఆర్ఎస్ జెండా పండుగలో భాగంగా కార్యకర్తలు సమాజంలోని ప్రతి వర్గానికి చేరువ కావాలని పిలుపునిచ్చింది. కలిసి వచ్చే వారిలో సమాజం పట్ల బాధ్యత, అంకితభావం కలిగిన చురుకైన కార్యకర్తలతో సమస్యలపై పోరాడాల్సిన అవసరం ఉందని తెలిపింది. రాజకీయ చైతన్యం నిండిన ఒక బలమైన జన సమూహాన్ని ప్రజా ఉద్యమాల కోసం నిర్మిద్దామని పిలుపునిచ్చింది.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
తెలుగు దిన పత్రిక
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
hyderabadestate.co.in
మంగళవారం 12 మే 2026

# వికసిత్ భారత్ లక్ష్యాలకు తెలంగాణ భాగస్వామ్యం

## రాష్ట్ర అభివృద్ధి ప్రాజెక్టులకు కేంద్రం సానుకూలంగా స్పందించాలని ప్రధానికి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 10 :-
వికసిత్ భారత్–2047 లక్ష్యాల సాధనలో తెలంగాణ రాష్ట్రం కీలక పాత్ర పోషించేందుకు సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తెలిపారు. రాష్ట్రానికి సంబంధించిన పలు జాతీయ ప్రాధాన్యత ప్రాజెక్టుల ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి త్వరితగతిన ఆమోదాలు ఇవ్వాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కోరారు. హైదరాబాద్ హెచ్ఐసీసీలో నిర్వహించిన అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతో కలిసి ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, లోక్‌సభ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన ముఖ్యమంత్రి, “2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాలను సాధించేందుకు తెలంగాణ తనవంతు సహకారం అందిస్తుంది. అదే దిశగా తెలంగాణ రైజింగ్–2047 లక్ష్యాలతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోంది” అని పేర్కొన్నారు.?జాతీయ ప్రాధాన్యత గల ప్రాజెక్టులకు కేంద్ర అనుమతులు త్వరగా లభించేలా ప్రధానమంత్రి కార్యాలయంలో ప్రత్యేక “సింగిల్ విండో టాస్క్ ఫోర్స్” ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రీజినల్ రింగ్ రోడ్, హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణ, మూసీ నది పునరుజ్జీవ ప్రాజెక్టు, రేడియల్ రోడ్లు, హైదరాబాద్–మచిలీపట్నం 12 లేన్ల రహదారి వంటి కీలక ప్రతిపాదనలు కేంద్రం పరిశీలనలో ఉన్నాయని గుర్తుచేశారు.“రాష్ట్ర ప్రయోజనాల కోసం అనేకసార్లు కేంద్ర మంత్రులను, ప్రధానమంత్రిని కలిసి ప్రాజెక్టులపై చర్చించాను. తెలంగాణకు సంబంధించిన పలు ప్రాజెక్టులకు అత్యవసర అనుమతులు అవసరం. రెండు గంటల సమయం కేటాయించి అన్ని ప్రతిపాదనలను సానుకూలంగా పరిశీలించాలి” అని కోరారు.దేశ ఆర్థికాభివృద్ధి మహానగరాల అభివృద్ధిపైనే ఆధారపడి ఉందని పేర్కొంటూ, ఢిల్లీ, ముంబయి, చెన్నై, కోల్‌కతా, బెంగళూరు, హైదరాబాద్ వంటి నగరాల అభివృద్ధితోనే దేశం ప్రపంచంలో అగ్రస్థానంలో నిలుస్తుందని తెలిపారు. యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు కూడా అదే ద్వారా కలుగుతాయని అన్నారు. వికసిత్ భారత్–2047 లక్ష్యాల ప్రకారం దేశాన్ని 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దాలన్న ప్రధానమంత్రి సంకల్పానికి తెలంగాణ సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు. దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి చేర్చాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందన్నారు.కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తెలంగాణ అభివృద్ధికి కేంద్రం సహకరిస్తుందని చెబుతున్నారని,



రాష్ట్ర ప్రజలకు కూడా అదే నమ్మకం ఉందని పేర్కొన్నారు. తెలంగాణకు సంబంధించిన పెండింగ్ ప్రాజెక్టులు, ప్రతిపాదనలకు కేంద్రం త్వరలోనే ఆమోదం తెలుపుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్‌లో ఏర్పాటు చేసిన పీఎం మిత్రా పార్క్ (కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్)ను ప్రధానమంత్రి ప్రారంభించారు. సంగారెడ్డి–జహీరాబాద్ ఇండస్ట్రియల్ కారిడార్, మహబూబ్‌నగర్–గూడబెల్లూరు జాతీయ రహదారి (ఎన్‌హెచ్–167), కాజీపేట–విజయవాడ మల్టీ ట్రాకింగ్ రైల్వే ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేశారు. హైదరాబాద్ మల్కాపూర్‌లో ఇండియన్ ఆయిల్ గ్రీన్‌ఫీల్డ్ టెర్మినల్‌ను జాతికి అంకితం చేశారు.

# దేశాభివృద్ధిలో మహిళలకు 33% రిజర్వేషన్లు కీలకమైన మైలురాయి

## రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ కార్యదర్శి శివ నాగేశ్వరరావు





హైదరాబాద్, మే 10: రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ కార్యదర్శి శివ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ తీసుకువచ్చిన మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ వైఖరిని నిరసిస్తూ సోమవారం హైదరాబాద్ , ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద మహాధర్నా నిర్వహించారు.భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీసుకువచ్చిన చారిత్రాత్మక ‘నారీ శక్తి వందన్ అధినియం‘ (మహిళా రిజర్వేషన్ బిల్లు) పట్ల మా ‘రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా (అథవాలే)‘ సంపూర్ణ మద్దతును ప్రకటిస్తోందని రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ కార్యదర్శి శివ నాగేశ్వరరావు తెలిపారు. చట్టసభల్లో మహిళలకు 33% వాటా కల్పించడం అనేది దేశాభివృద్ధిలో ఒక కీలక మైలురాయి అని అన్నారు. భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కలలుకన్న మహిళా సాధికారతను నిజం చేస్తూ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం చారిత్రాత్మకమైన ‘మహిళా రిజర్వేషన్ బిల్లు‘ను తీసుకురావడం జరిగిందన్నారు. చట్టసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పిస్తూ మోడీ తీసుకున్న ఈ నిర్ణయం దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ పరిణామం. ఇది మహిళా లోకానికి దక్కిన గొప్ప అదృష్టంగా మా పార్టీ భావిస్తోంది.అయితే, మహిళలకు ఇంతటి గొప్ప మేలు జరుగుతుంటే, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, వారి మిత్రపక్షాలు ఈ బిల్లు పట్ల వ్యవహరించిన తీరు, వారి వ్యతిరేక వైఖరి అత్యంత విచారకరమని అన్నారు. ఇది ఆ పార్టీకి మహిళల పట్ల ఉన్న చిత్తశుద్ధి లేమిని తెలియజేస్తోందని విమర్శించారు. ఈ నేపథ్యంలో, ఎన్డీయే భాగస్వామ్య పక్షమైన మా ‘రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా (అథవాలే)‘ జాతీయ అధ్యక్షులు, కేంద్ర మంత్రి రాందాస్ అథవాలే ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో ఈ బిల్లుకు అనుకూలంగా నిర్వహించిన ధర్నాలో శివ నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకత్వం, మహిళా బిల్లు పట్ల అవలంబించిన వ్యతిరేక విధానాలను అట్టడుగు వర్గాల ప్రజలకు, మహిళలకు తెలియజేయడమే లక్ష్యంగా, మా నాయకులు పేరం శివ నాగేశ్వరరావు గౌడ్ ఆధ్వర్యంలో ఈ నిరసన, మద్దతు కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టడం జరిగింది. ఈ ధర్నా ద్వారా మహిళా రిజర్వేషన్ బిల్లు ఆవశ్యకతను, మోడీ కి మా పూర్తి మద్దతును బహిరంగంగా తెలియజేస్తున్నాము. ఈ ధర్నాకు రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ నాయకులు డాక్టర్ సంఘం శ్రీధర్, రాష్ట్ర నాయకులు దాచారపు శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గడ్డి రవికుమార్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఆర్పీ నీల, పొలిటికల్ ఉమెన్స్ అధ్యక్షులు గంగాపురం పద్మ, జగన్నాథం రాజిరెడ్డి, అసేంట్ ఓనర్ సెక్రెటరీ ఎన్ ఆర్ సి రాజు, ఏఐఆర్‌ఆర్టీ సెక్రెటరీ నర్సింగ్ రావు, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సాంబ తదితరులు పాల్గొన్నారు.





## కోనపురి రాములు కురుమ వర్ధంతి.

## ఘన నివాళులు అర్పించిన..

## కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర కమిటీ.

హైదరాబాద్ ఎస్టేట్.ప్రతినిధి 11 మే 2026 వలిగొండ వలిగొండ మండలం దాసిరెడ్డిగూడెం గ్రామం కో నపురి రాములు 12వ వర్ధంతి సందర్బంగా కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు కుండే వెంకటేష్ కురుమ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించి, ఈ సందర్బంగా వెంకటేష్ కురుమ మాట్లాడుతు భూమి కోసం, భుక్తి కోసం, నక్షల్స్ బరిలో ప్రజల తరుపున పోరాడి, అది సరియైన దారి కాదు. అని ప్రజాస్వామ్య పద్దతిలో ప్రజల ఓట్ల తో గెలిచి ప్రజల మధ్యలో ఉండాలని ఉద్యమ పార్టీ దీ=ా పార్టీ నీ ఎంచుకుని పార్టీలో క్రియాశీలక బాధ్యతలు చేపట్టి ప్రజ క్షేత్రం లో తిరుగుతున్న సందర్బం లో నయీమ్ ముఠా చేతులలో 2011 దుర్మరణం చెందడం యావత్ తెలంగాణా సమాజం తీవ్ర దిగ్భ్రాంతి చెందింది , బడుగు బలహీన వర్గాల ముద్దు బిడ్డ నీ కోల్పోయమని వెంకటేష్ అన్నారు. ఈ సందర్బంగా కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర కోశాధికారి రావుల ఐలయ్య కురుమ, రాష్ట్ర కార్యదర్శి దెందే బిక్షపతి కురుమ, ఎల్ బి నగర్ అధ్యక్షులు కాల్నే మల్లేశం కురుమ, ఉపాధ్యక్షులు బండారి శ్రీశైలం కురుమ,యాదాద్రి జిల్లా ఇంచార్జి కేమిడీ ఉపేందర్ కురుమ తదితరులు కలిసి ఘన నివాళులు అర్పించారు.

## మృతుడు చాకలి నారాయణ

## కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

**రామాయంపేట** మెదక్ జిల్లా రామాయంపేట మండల పరిధిలోని రాయిలాపూర్ గ్రామానికి చెందిన చాకలి నారాయణ మరణించడం జరిగింది.అట్టి విషయాన్ని తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకుడు గట్టు ప్రశాంత్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి వారిని ఓదార్చి గ్రామ సర్పంచ్ గట్టు సుశీల చేతుల మీదుగా 5000 రూపాయలు ఆర్థికసాయం వారికి అందజేశారు.ఆర్థికసాయం చేసినందుకు గట్టు ప్రశాంత్ కుటుంబ సభ్యులకు బాధిత కుటుంబీకులు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు శంకర్ శ్రీనివాస్ రామచంద్రం దయాకర్ బాలమల్లు తదితరులు పాల్గొన్నారు.




# వడ్డెర కో ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ గా గుంజ రేణుక నారాయణ నియామకంపై హర్షం

## అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రమేష్ మంజాల

హైదరాబాద్, మే 10: రాష్ట్రంలో అత్యంత బలహీనవర్గానికి చెందిన మహిళ గుంజ రేణుక నారాయణ ను వడ్డెర కో ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ గా రాష్ట్ర ప్రభుత్వం నియమించడం పట్ల అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రమేష్ మంజాల హర్షం వ్యక్తం చేస్తూ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్, బషీర్ నాగ్, దేశోద్ధారక భవన్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సంఘం మహిళా అధ్యక్షురాలు కుంచపు రామ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు రాపెన్ గిరిబాబు, ఉపాధ్యక్షులు ఏం. హనుమంతు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు డి. కృష్ణ, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఈ. వెంకటేష్, ఎల్బీ నగర్ నియోజకవర్గం అధ్యక్షులు కె. బ్రహ్మయ్య తో కలసి రమేష్ మంజాల మాట్లాడుతూ గత ముఖ్యమంత్రి వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి రాష్ట్రంలో వడ్డెర కులస్థులు అత్యంత వెనుకబడి ఉన్నారని గుర్తించి, వడ్డెర ఫెడరేషన్ ఏర్పాటు చేసిన వడ్డెరుల సంక్షేమం కోసం రుణాలు మంజూరు చేయడం జరిగిందని, అనంతరం బి.ఆర్.ఎస్ పాలనలో వడ్డెర ఫెడరేషన్ కు నిధులు మంజూరు చేయకుండా మొండి చేయి చూపిందని గుర్తు చేసారు. సామజిక కార్యకర్తగా, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలుగా ప్రజలకు, పార్టీకు సేవలందించిన గుంజ రేణుక నారాయణ ను వడ్డెర కో ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించడాన్ని బి.ఆర్.ఎస్ పార్టీకి చెందిన వడ్డెర కుల ద్రోహులు వ్యతరేకిస్తున్నారని, బి.ఆర్.ఎస్ హయాంలో వడ్డెర ఫెడరేషన్ కు ఎందుకు నిధులు కేటాయించలేదని, కార్పొరేషన్ ఏర్పాటు చేసి చైర్మన్ ను ఎందుకు నియమించలేదని అయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అత్యంత వెనుకబడి ఉన్న వడ్డెర సామాజికవర్గాన్ని గుర్తించి వారి సాధికారతకు వడ్డెర కో ఆపరేటివ్ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఒక మహిళను చైర్మన్ గా నియమించడం అభినందనీయం అని, అణుగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసే కాంగ్రెస్ పార్టీ ని విమర్శిస్తే సహించేదిలేదని, తగిన బుద్ధి చెపుతామని హెచ్చరించారు. వడ్డెరులు దశాబ్దాల నుండి కాంగ్రెస్ పార్టీ వెంటనే ఉన్నారని, ఇక ముందుకు కూడా కాంగ్రెస్ పార్టీ వెంటనే ఉంటామని రమేష్ మంజాల తెలిపారు.


## జెల్ పల్లి సూపర్వైజర్ బుడిమల కుమార్‌కీ కార్మికుల ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు

( హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి కృష్ణ చారి మహేశ్వరం మే 10:)




రంగారెడ్డి జిల్లా నియోజకవర్గం బాలాపూర్ మండల్ శంషాబాద్ జిహెచ్ఎంసి65 డివిజన్ జల్ పల్లి సర్కిల్17 జిహెచ్ఎంసి సూపర్వైజర్ బుడుమల కుమార్ తన జన్మదిన వేడుక సందర్భంగా కార్మికులతో కలిసి ఘనంగా నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన జన్మదిన వేడుకలు నా కార్మికుల తో కలిసి నిర్వహించినందుకు ఎంతో సంతోష పడుతున్నానని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి కార్మికులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# వివిధ వివాహాలకు హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు





( హైదరాబాద్ ఎస్టేట్ మహేశ్వరం ప్రతినిధి కృష్ణ చారి మే 10:)
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ పరిధిలో వివిధ వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్. కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారుగల్ల లాజర్. మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా. కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం గ్రామ 10 వ వార్డు ఇంచార్జ్ కాకి మల్లేష్ ముదిరాజ్. సీనియర్ నాయకులు మోతే యాదయ్య. గగనం ఆంజనేయులు తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు

హైదరాబాద్ ఎస్టేట్
మంగళవారం 12 మే 2026

# ఓఆర్ఆర్‌పై ఘోర రోడ్డు ప్రమాదం

## - నెల్లూరుకు చెందిన ఇద్దరు యువకులు మృతి

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 10 :-
ఆదిబట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఔటర్ రింగ్ రోడ్‌పై శనివారం తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసుల వివరాల ప్రకారం.. నెల్లూరుకు చెందిన కత్తి భరత్ కాంత్ (31), గూడ సాయి త్రిలోక్ (31) హైదరాబాద్ వైపు కారులో ప్రయాణిస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది.
ఈరోజు ఉదయం సుమారు 3:20 గంటల సమయంలో బొంగులూరు నుంచి తుక్కుగూడ వైపు వెళ్తున్న కారు (ఊ్రా 40 న్ 9599) 111.5 కిలోమీటర్ వద్ద ఎగ్జిట్-12 సమీపంలో ముందు వెళ్తున్న కంటైనర్ లారీని వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. కారు డ్రైవర్ అతివేగం, నిర్లక్ష్యంగా వాహనం నడపడం వల్లే ప్రమాదం జరిగినట్లు ప్రాథమిక విచారణలో తేలిందని పోలీసులు తెలిపారు. ఓఆర్ఆర్ రూట్ పెట్రోలింగ్ అధికారి శ్రీకాంత్ సమాచారం మేరకు ఘటనాస్థలికి చేరుకున్న ఓ ఆర్ ఆర్ ఇన్సిడెంట్ మేనేజర్ రాయవరపు ప్రేమ్ కుమార్ పరిస్థితిని పరిశీలించారు. కారులో ఉన్న ఇద్దరికీ తలకు తీవ్ర గాయాలు కావడంతో వారు అక్కడికక్కడే మృతి





చెందినట్లు గుర్తించారు. పోలీసుల సహాయంతో మృతదేహాలను కారులో నుంచి బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఘటనపై ఆదిబట్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.







# పోలీస్ శాఖలో మరింత మెరుగైన స్మార్ట్ సొల్యూషన్స్ సేవలు

హైదరాబాద్, మే 10: పోలీస్ శాఖలో ఆధునిక ఐటీ టెక్నాలజీ, డిజిటల్ సేవలు, స్మార్ట్ సొల్యూషన్స్ ద్వారా సేవల సామర్థ్యాన్ని మరింత మెరుగు పర్చేందుకు తమవంతు పూర్తి సహాయ సహకారాలు అందించనున్నట్లు బిఎస్ఐటీ సాఫ్ట్వేర్ సర్వీసెస్ సంస్థ వ్యవస్థాపకులు, సీఈఓలు భానుచందర్ గారిగెల్లా, శారధ నేనావత్ లు తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర డీజీపీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సివి అనంద్ ఐపిఎస్ ను వారు మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా డీజీపీతో స్మార్ట్ సొల్యూషన్స్ ద్వారా పోలీస్ శాఖలో సేవల సామర్థ్యాన్ని మరింత మెరుగుపర్చే అంశాలపై చర్చించినట్లు వారు తెలిపారు. 11 సంవత్సరాలకు పైగా ఐటీ రంగంలో అనుభవం కలిగిన బీఎస్ఐటీ సాఫ్ట్వేర్ సర్వీసెస్ వెబ్ సైట్స్ డెవలప్మెంట్, మొబైల్ అప్లికేషన్స్, ఈఆర్పీ, క్లౌడ్ ఆధారిత సాఫ్ట్వేర్ సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. బీఎస్ఐటీ సాఫ్ట్వేర్ సర్వీసెస్ సంస్థ ఐటీ రంగంలో సాధిస్తున్న అభివృద్ధిని డీజీపీ అభినందించారు. ఐటీ సంస్థ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు

# అంగరంగ వైభవంగా వనం వారి ఆత్మీయ సమ్మేళనం





హైదరాబాద్, మే 10: హయత్ నగర్ లోని ధనంజయ గార్డెన్స్ ఫంక్షన్ హాల్లో ఆదివారం వనం కుటుంబీకుల వనం వారి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం అంగరంగ వైభవంగా కన్నుల పండగ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో వనం కుటుంబీకులు కుల బంధవులు విచ్చేశారు. ఈ సందర్భంగా ఒకరిని ఒకరు ఆత్మీయంగా పలకరించుకొని పరిచయాలు చేసుకొని వారి అభిమానాన్ని ఆత్మీయతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చేనేతకు సంబంధించి మహిళలు పురుషులు హ్యాండ్లూమ్ వాక్ లో పాల్గొనడం జరిగింది. ముఖ్యంగా మాతృ దినోత్సవ సందర్భంగా మాతృమూర్తులు అందరికీ సత్కరించుకోవడం జరిగింది. రాబోవు ఫాదర్స్ డే ను పురస్కరించుకొని తండ్రులందరినీ సత్కరించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో లక్కీ డిప్ విజేతలకు ఆకర్షణీయమైన బహుమతులను అందజేయడం జరిగింది. వనం వారందరూ జాతీయ గీతాలు భక్తిశ్రద్ధలతో ఆలపించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వనం జయశ్రీ, వనం శ్రీ సరిత, వ్యాఖ్యతలుగా వ్యవహరించడం జరిగింది. వనం సుమన్, వనం విశ్వనాథం, వనం దుశ్యాంతల, వనం జయరాజ్, వనం పద్మనాభం, వనం మహేష్, వనం వంశీకృష్ణ, వనం యాదగిరి, వనం చంద్రమౌళి, వనం శ్రీనివాస్, వనం సిరివెన్నెల, వనం నర్మదా తదితరులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

**కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , తెలంగాణ ప్రభుత్వ విప్ & ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, హృదయపూర్వక శుభాభినందనలు మరియు కృతజ్ఞతలు తెలిపిన కురుమ యువ చైతన్య సమితి యాదాద్రి జిల్లా ఇంచార్జి కేమిడి. ఉపేందర్ కురుమ.**

హైదరాబాద్ ఎస్టేట్ 07 మే 2026 యాదాద్రి భువనగిరి.
తెలంగాణ రాష్ట్రంలో కురుమ సమాజ ఆత్మగౌరవాన్ని నిలబెట్టే దిశగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న కురుమ కార్పొరేషన్ ఏర్పాటు నిర్ణయం చారిత్రాత్మకమైనది. ఎన్నో సంవత్సరాలుగా కురుమ సమాజం కోరుతున్న ఈ న్యాయమైన అభ్యర్థనను గత ప్రభుత్వాలు పట్టించుకోకపోయినా, కురుమ సమాజానికి ఏకైక ఎమ్మెల్యేగా ఉన్న బీర్ల ఐలయ్య ముఖ్యమంత్రి కి వినతిపత్రం అందించగా, వెంటనే సానుకూలంగా స్పందించి నిర్ణయం తీసుకోవడం ఎంతో హర్షణీయం. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర ప్రభుత్వానికి, సంబంధిత మంత్రివర్గ సభ్యులకు మరియు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కురుమ కు సమాజం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. కురుమ సమాజ అభివృద్ధి, సంక్షేమం మరియు ఆర్థిక పురోగతిని దృష్టిలో పెట్టుకుని తీసుకున్న ఈ నిర్ణయం సమాజానికి కొత్త నమ్మకాన్ని, ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చింది. ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాలను సమానంగా గౌరవిస్తూ, బీసీల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ సామాజిక న్యాయం దిశగా ముందుకు సాగుతుండటం అభినందనీయం. మరొక్కసారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, కురుమల ముద్దుబిడ్డ బీర్ల ఐలయ్య కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను

